నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 2 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 2, 2023
NIZAMABAD
పేజీలు PAGES : 12





వేల్పూర్‌లో సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి వేముల

# జిల్లాకు గులాబీ బాస్

## నేడు వేల్పూర్‌కు, రేపు ఆర్మూర్‌కు..

3

- ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్న సీఎం కేసీఆర్
- భారీ ఏర్పాట్లు చేసిన మంత్రి వేముల, జీవన్‌రెడ్డి
- స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలిరానున్న జనం
- ప్రజలకు దిశానిర్దేశం చేయనున్న సీఎం

**ఉద్యమ** వారధి, సంక్షేమ సారథి సీఎం కేసీఆర్ నేడు, రేపు నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. వేల్పూర్, ఆర్మూర్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొననున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులు వేముల ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. గురువారం వేల్పూర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించనున్న కేసీఆర్ సభకు మంత్రి వేముల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. లక్షలాదిగా జనం స్వచ్ఛందంగా తరలిరానున్న ఈ కార్యక్రమం కోసం గ్యాలరీలు, వేదిక సహా ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో వేల్పూర్‌కు రానున్న సీఎం.. ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. బీఆర్‌ఎస్ పాలనలో చేసిన పనులు, మరోసారి అధికారంలోకి వస్తే చేయబోయే పనులను వివరించనున్నారు.

– కమ్మర్‌పల్లి/వేల్పూర్, నవంబర్ 1



బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆర్మూర్‌లో సీఎం సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

- కేసీఆర్ సభకు వచ్చే జనంతో ప్రతిపక్షాల్లో వణుకు పుట్టాలె
- కామారెడ్డిలో నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్
- ఈ ఎన్నికలు ఢిల్లీ దొరలకు తెలంగాణ ప్రజలకు మధ్యే పోటీ
- భిక్కనూర్, దోమకొండ మండలాల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- దోమకొండను మున్సిపాలిటీ చేస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర మంత్రి కేటీఆర్
- కేసీఆర్‌కు నామినేషన్ ఖర్చులకు రూ.50వేలు ఇచ్చిన కోనాపూర్ గ్రామస్తులు

పౌరుషం చూపాలె..

# ప్రతిపక్షాలకు దడ పుట్టాలె..

వివరాలు 4 లో...



# మీరే నా బలం.. బలగం

- బీసీ బిడ్డను మరోసారి ఆశీర్వదించండి..
- చంద్రబాబు ఏజెంట్ రేవంత్‌రెడ్డి
- మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

8



మున్నూరుకాపు కులస్తులు బహూకరించిన నాగలితో ఎమ్మెల్యే బాజిరెడ్డి

# గులాబీ గుబాళింపు

- లోపలి పేజీల్లో..

## బీఆర్‌ఎస్‌లోకి చేరికల వెల్లువ